TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదిలాబాద్ ఆత్మగౌరవం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 145 | ఆదివారం 04 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

పిల్లలకు తల్లిదండ్రులు ప్రేమగా అవగాహన కల్పించాలి

‘పిల్లలు, మహిళల భద్రత పట్ల రాష్ట్రప్రభుత్వం కటుబిట్టమైన చర్యలు

దేశంలోనే తొలి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం

3,000 మందికి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శిక్షణ

బాధిత పిల్లలకు అన్నీ రకాలుగా ప్రభుత్వం అండ

తల్లిదండ్రులు, న్యాయశాఖ, ప్రభుత్వం కలిసి పనిచేయాలి’

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్‌లో నల్సా సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పిల్లల సైబర్ భద్రతపై మాట్లాడారు. ‘మనం పెద్దవాళ్లం ఏది మంచో.. ఏది చెడో.. ఏది నిజమో.. ఏది అబద్ధమో తెలుసుకోగలం. కానీ పిల్లలు అలా కాదు. వారికి లోకంతీరు తెలియదు. పిల్లలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు. వాళ్లు భయంతో ఎవరికీ చెప్పలేకపోతున్నారు. ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులు పాత్ర ప్రముఖమైనది. ముందుగా పిల్లలతో కాస్త మాట్లాడండి. వారి గురించి తెలుసుకోండి. అలా అని వారు చేసే పొరపాట్లపై కోప్పడకూడదు. వారికి నెమ్మదిగా ప్రేమతో అవగాహన కల్పించండి. అవసరమైనప్పుడు సైబర్ నేరాల కోసం -- 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం -- 1098 నెంబర్లను సంప్రదించండి’ అని ముఖ్యమంత్రి సూచించారు. ‘పిల్లలు, మహిళల భద్రత పట్ల రాష్ట్రప్రభుత్వం కటుబిట్టమైన చర్యలు తీసుకుంటోంది.

2లో



టీవీకే అభ్యర్థిపై స్టాలిన్ బాడీషేమింగ్ కామెంట్

టీవీకే ధర్మపురం బైపోల్ అభ్యర్థి సత్యభామపై తమిళనాడు మాజీ సీఎం ఎంకే స్టాలిన్ బాడీషేమింగ్ కామెంట్లు చేశారు. ఆమెను సోమర్‌సాల్ట్ భామా అని విమర్శించారు. ఉపఎన్నిక జరగనున్న ధర్మపురంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ అధికార టీఎంకేపై పలు ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను టీఎంకే కొనుగోలు చేస్తోందని, అంతేకాకుండా అన్నాడీఎంకేను చీల్చేందుకూ కుట్రపన్నుతోందని ఆరోపించారు. అలాగే, టీఎంకే అభ్యర్థి సత్యభామపైనా పలు విమర్శలు చేశారు.

2



జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టారు. సీఈసీని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయనను జైల్లో పెట్టే వరకూ దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం నాటి జంతర్ మంతర్ మార్చ్ లో సుమారు 3 వేల మంది పాల్గొన్నామని డీవైఎఫ్ఐ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ రహీమ్, జనరల్ సెక్రటరీ హిమాఘ్నురాజ్ భట్టాచార్య తెలిపారు.

2



దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ ‘సత్యాగ్రహ’

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత: మంత్రి తుమ్మల



: ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. స్వల్పకాలిక.. తక్కువ పెట్టుబడి పంటలను ఎంచుకోవాలని నిర్దేశించారు.

2



మమత గాయం ఫేక్.. బెంగాల్ సీఎం సంచలన ఆరోపణలు

ఓట్లు తొలగించి నాలుగోసారి అధికారంలోకి రావాలని యత్నం.. బీజేపీపై వీహెచ్ ఫైర్



ఆర్ఎస్ఎస్, బీజేపీకి రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన లేదని ప్రభుత్వ సలహాదారుడు వీహెచ్ వ్యాఖ్యానించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. ఓట్లు తొలగించి నాలుగోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్‌ను తన గుప్పిట్లో పెట్టుకుందని విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్‌ను అడ్డం పెట్టుకొని ఓట్లు తొలగిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు.

2

వచ్చే ఎన్నికల్లో పోటీపై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన



ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌తో ప్రయాణం మరింత సులభం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



పిల్లలకు తల్లిదండ్రులు ప్రేమగా అవగాహన కల్పించాలి

‘పిల్లలు, మహిళల భద్రత పట్ల రాష్ట్రప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు

దేశంలోనే తొలి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం

3,000 మందికి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శిక్షణ

బాధిత పిల్లలకు అన్నీ రకాలుగా ప్రభుత్వం అండ

తల్లిదండ్రులు, న్యాయశాఖ, ప్రభుత్వం కలిసి పనిచేయాలి’

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

హైదరాబాద్‌లో నల్సా సౌత్ జోన్ రీజినల్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పిల్లల సైబర్ భద్రతపై మాట్లాడారు. ‘మనం పెద్దవాళ్లం ఏది మంచో.. ఏది చెడో.. ఏది నిజమో.. ఏది అబద్దమో తెలుసుకోగలం. కానీ పిల్లలు అలా కాదు. వారికి లోకంతీరు తెలియదు. పిల్లలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు. వాళ్లు భయంతో ఎవరికీ చెప్పలేకపోతున్నారు.



ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులు పాత్ర ప్రముఖమైనది. ముందుగా పిల్లలతో కాస్త మాట్లాడండి. వారి గురించి తెలుసుకోండి. అలా అని వారు చేసే పొరపాట్లపై కోప్పడకూడదు. వారికి నెమ్మదిగా ప్రేమతో అవగాహన కల్పించండి. అవసరమైనప్పుడు సైబర్ నేరాల కోసం -- 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం -- 1098 నెంబర్లను సంప్రదించండి’ అని ముఖ్యమంత్రి సూచించారు. ‘పిల్లలు, మహిళల భద్రత పట్ల రాష్ట్రప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. దేశంలోనే తొలి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం. పోలీసులు, భరోసా కేంద్రాలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ప్రత్యేక కోర్టులు, న్యాయ సేవా సంస్థలు, విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో సైబర్-భరోసా సైబర్ ల్యాబ్‌లు.. ఇలా మన దగ్గర అనేక వ్యవస్థలు ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నీ సమన్వయంతో పనిచేయాలి. అంతేకాకుండా.. పాఠశాల విద్యాశాఖతో అవగాహన ఒప్పందం(మోఖ) కుదుర్చుకుంది. దీంతో ఉపాధ్యాయులు పిల్లలకు వారి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు 3,000 మందికి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శిక్షణ ఇచ్చాం. బాధిత పిల్లలకు అన్నీ రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆర్థిక సహాయం నుంచి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించడం వరకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. పిల్లలను రక్షించేందుకు తల్లిదండ్రులు, న్యాయశాఖ, ప్రభుత్వం కలిసి పనిచేయాలి’ అని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు.

టీవీకే అభ్యర్థిపై స్టాలిన్ బాడీషేమింగ్ కామెంట్

ఇంటర్నెట్ డెస్క్:

టీవీకే ధర్మపురం బైపోల్ అభ్యర్థి సత్యభామపై తమిళనాడు మాజీ సీఎం ఎంకే స్టాలిన్ బాడీషేమింగ్ కామెంట్లు చేశారు. ఆమెను సోమర్‌సాల్ట్ భామా అని విమర్శించారు. ఉపఎన్నిక జరగనున్న ధర్మపురంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ అధికార టీఎంకేపై పలు ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను టీఎంకే కొనుగోలు చేస్తోందని, అంతేకాకుండా అన్నాడీఎంకేను చీల్చేందుకూ కుట్రపన్నుతోందని ఆరోపించారు. అలాగే, టీఎంకే అభ్యర్థి సత్యభామపైనా పలు విమర్శలు చేశారు. కాగా.. సత్యభామ గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే అభ్యర్థిగా ధర్మపురంలో పోటీచేసి గెలిచారు. కొన్ని వారాలకే తన పదవికి రాజీనామా చేసి టీఎంకేలో చేరారు. ఇప్పుడు ఆ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. టీఎంకే తరపున ఆమె ధర్మపురం అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.

నీతులు చెప్పి అభ్యర్థులను కొంటున్నారు

అవినీతికి పాల్పడబోమని అధికార టీవీకే పార్టీ నేతలు అసెంబ్లీ ఎన్నికలకు ముందు చెప్పారని, ఇప్పుడే వారే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొంటున్నారని స్టాలిన్ విమర్శించారు. అలా అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలలో సత్యభామ కూడా ఉన్నారని ఆయన ఆరోపించారు. ఆమె సూట్‌కేస్ భామ మాత్రమే కాదని, సోమర్‌సాల్ట్ భామ కూడా అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై అధికార పార్టీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. స్టాలిన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని టీవీకే లీడర్, ఆరోగ్య శాఖ మంత్రి అరుణ్ రాజ్ డిమాండ్ చేశారు. మరోవైపు అన్నాడీఎంకే కూడా అధికార పార్టీపై పలు విమర్శలు చేసింది. ప్రతిపక్ష నేతలను అధికార పార్టీ డబ్బులు ఇచ్చి కొంటోందని ఆరోపించింది. అయితే, ఎమ్మెల్యేలను కొన్నట్లు వస్తున్న ఆరోపణలను టీవీకే ఖండించింది. తాము ఎవరినీ కొనలేదని, ఇతర పార్టీల ఎమ్మెల్యేలే తమ పదవులకు రాజీనామా చేసి టీవీకేలో చేరారని పేర్కొంది.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

ఇంటర్‌నెట్ డెస్క్:

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టారు. సీఈసీని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయనను జైల్లో పెట్టే వరకూ దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం నాటి జంతర్ మంతర్ మార్చ్ లో సుమారు 3 వేల మంది పాల్గొన్నామని డీవైఎఫ్ఐ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ రహీమ్, జనరల్ సెక్రటరీ హిమాఘ్నురాజ్ భట్టాచార్య తెలిపారు.ఈ సందర్భంగా తమపై పోలీసులు దాడి చేశారని వారు ఆరోపించారు. పోలీసుల దాడిని ఖండించారు. నిన్నటి ప్రదర్శనలో జంతర్ మంతర్ వద్దకు ప్రదర్శనకారులు వెళ్లకుండా పోలీసులు మెట్రోస్టేషన్లు మూసివేశారని, బారికేడ్లు ఏర్పాటు చేసి వేలాది మంది బలగాలతో ఆందోళనకారులను అడ్డుకున్నారని చెప్పారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, బృందా కారత్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సహా అన్ని పార్టీల నేతలను అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారని ఆరోపించారు.

ఈనెల 7, 8న దేశవ్యాప్తంగా కాలేజీల్లో ప్రదర్శనలు

ఈనెల 7, 8వ తేదీల్లో ‘ఓటుకు వాయిస్ పేరిట’ దేశవ్యాప్తంగా కాలేజీ క్యాంపస్‌లలో భారత ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా రెఫరెండమ్, సాంస్కృతిక నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని డీవైఎఫ్ఐ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ రహీమ్, జనరల్ సెక్రటరీ హిమాఘ్నురాజ్ భట్టాచార్య తెలిపారు. 9న ‘గుడ్ బై జ్ఞానేశ్’ పిలుపుతో దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో నిరసనలు, ఆందోళనలు చేస్తామని వారు తెలిపారు. 10 వ తేదీన జంతర్ మంతర్ వేదికగా శాంతి యుత నిరసన చేపడతామని వెల్లడించారు. సీజేపీ సహా అన్ని పార్టీలు ఆ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటాయని చెప్పారు.

దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ ‘సత్యాగ్రహ’

ఢిల్లీ,

దేశంలో వివిధ సమస్యలపై ఒంటరిగా పోరాడుతున్న ప్రజల గొంతుకలను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ (శనివారం) ‘సత్యాగ్రహ’అనే నూతన డిజిటల్ వేదికను ప్రారంభించారు. మహాత్మా గాంధీ 157వ జయంతి ముగిసిన మరుసటి రోజే, ఆయన అహింసాత్మక పోరాట సిద్ధాంతం స్ఫూర్తితో రూపొందించిన ఈ ప్లాట్‌ఫారమ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ప్రధాన లక్ష్యం

దేశంలోని విభిన్న ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యల నిరసనలను, ఉద్యమాలను ఒక ఇంటరాక్టివ్ మ్యాప్ (xత్పతీఖిష్ఱఅజవ మీఖిజూ) ద్వారా ఒకే చోట అనుసంధానించడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశం. ఒకే తరహా సమస్యలపై వేర్వేరు ప్రదేశాల్లో పోరాడుతున్న వ్యక్తులు, సంఘాలు ఒకరినొకరు గుర్తించి మద్దతు తెలుపుకోవడానికి ఇది సహాయపడుతుంది.‘దేశంలో సత్యం,



న్యాయం అణచివేతకు గురవుతున్న ప్రతి చోటా ప్రజలకు అండగా నిలవడం ప్రతిపక్ష నాయకుడిగా నా బాధ్యత’ అని రాహుల్ గాంధీ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. వీధిపోరాటాల నుంచి పార్లమెంట్ వరకు, అలాగే లేఖల ద్వారా బాధితులకు మద్దతుగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు.

మమత గాయం ఫేక్.. బెంగాల్ సీఎం సంచలన ఆరోపణలు

ఇంటర్నెట్ డెస్క్:

తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి 2021లో తగిలిన గాయం నకిలీదంటూ పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి సంచలన ఆరోపణలు చేశారు. “ఆమె గాయానికి సంబంధించిన ఎక్స్‌రే రిపోర్ట్స్ నా దగ్గర ఉన్నాయి. ఆ రిపోర్ట్స్‌లో ‘ఫ్రాక్చర్ లేదు’ అని స్పష్టంగా ఉంది” అని ఆయన పేర్కొన్నారు. నిన్న (శుక్రవారం) నందిగ్రామ్‌లో బీజేపీ అభ్యర్థి హసిరాణి తరపున ప్రచారం చేస్తున్న సమయంలో సువేందు అధికారి ఈ వ్యాఖ్యలు చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమత గాయపడిన ఘటనను ఆయన గుర్తుచేశారు. కార్ డోర్‌లో కాలు ఇరుక్కుపోయి ఆమెకు స్వల్ప గాయమైందని అన్నారు. అయితే ఆ చిన్న గాయాన్ని మమత పెద్దది చేసి చూపించారని ఆరోపించారు.2021, మార్చి 10న నందిగ్రామ్‌లో ఎన్నికల ప్రచారం చేస్తూ మమతా బెనర్జీ గాయపడ్డారు. తోపులాట కారణంగా తన కాలు కారు తలుపులో ఇరుక్కుపోయిందని ఆమె తెలిపారు. అనంతరం మమతను అధికారులు ఎస్ఎస్‌కేఎమ్ అనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన డాక్టర్లు.. ఆమెకు తీవ్రగాయాలయ్యాయని అప్పట్లో వెల్లడించారు. తరువాత డిశ్చార్జ్ అయిన మమతా బెనర్జీ వీల్‌చైర్‌లోనే ఎన్నికల ప్రచారం కొనసాగించారు. కాగా ఎస్ఎస్‌కేఎమ్ ఆసుపత్రికి వెళ్లి మమత గాయాల రిపోర్ట్ చూశానని, అందులో డాక్టర్లు ‘ఫ్రాక్చర్ లేదు’ అని రాశారని సీఎం సువేందు అధికారి ప్రస్తుతం ఆరోపిస్తున్నారు.

ఓట్లు తొలగించి నాలుగోసారి అధికారంలోకి రావాలని యత్నం.. బీజేపీపై వీహెచ్ ఫైర్

హైదరాబాద్,

ఆర్ఎస్ఎస్, బీజేపీకి రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన లేదని ప్రభుత్వ సలహాదారుడు వీహెచ్ వ్యాఖ్యానించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. ఓట్లు తొలగించి నాలుగోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్‌ను తన గుప్పిట్లో పెట్టుకుందని విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్‌ను అడ్డం పెట్టుకొని ఓట్లు తొలగిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, కొత్త రాజ్యాంగాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. సెన్సెస్ జరుగుతున్నా కూడా ఓబీసీల ఊసే లేదని మండిపడ్డారు. కర్నాటకలో 15వేల ఓట్లు ఎందుకు తీసివేశారో జవాబు చెప్పలేదన్నారు.రేపు(ఆదివారం) ఓబీసీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో సభ నిర్వహిస్తున్నట్లు వీహెచ్ తెలిపారు. సభకు అందరూ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు వస్తున్నారని.. రేపటి సభ తర్వాత రాష్ట్రం అంత తిరుగనున్నట్లు ప్రకటించారు. ఓబీసీ గర్జన ఢిల్లీలో చూపించాలన్నారు. ‘ఇది మనకు చివరి అవకాశం. మనం అందరం యుద్ధం చేయాలి. అప్పుడే మనకు న్యాయం జరుగుతుంది. లేదంటే మన పిల్లలకు భవిష్యత్తు లేదు’ అని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపర్చాలని చెప్పుకొచ్చారు. సెన్సెస్‌లో కేంద్రం ఓబీసీల కాలం చేర్చే వరకు పోరాటాన్ని కొనసాగించాలని వీహెచ్ పిలుపునిచ్చారు.

వచ్చే ఎన్నికల్లో పోటీపై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

హైదరాబాద్,

వచ్చే ఎన్నికల్లో పోటీపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. డీలిమిటేషన్ జరిగితే తుంగతుర్తిలో పోటీ చేస్తారనే ప్రచారాన్ని ఆయన ఖండించారు. హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి ఉత్తమ్ ఈరోజు (శనివారం) చిట్‌చాట్ చేశారు. హుజూర్‌నగర్ నుంచే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయంలో సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు.తుంగతుర్తిలోని తాను పుట్టిన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడు బ్యారేజీల్లో మొత్తం డిజైన్ సమస్య అయితే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తేల్చిచెప్పారు. నిర్మాణ సంస్థల పరిధిలో ఏదైనా సమస్యలు ఉంటే వాళ్లే నిధులు ఖర్చు చేస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత: మంత్రి తుమ్మల

హైదరాబాద్,

: ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. స్వల్పకాలిక.. తక్కువ పెట్టుబడి పంటలను ఎంచుకోవాలని నిర్దేశించారు. ఈరోజు (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అన్నదాతలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో రబీ విత్తన పంపిణీని ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. చీఖ్లీవో, చీవీజూ-జూ పథకాల కింద విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయా ప్రాజెక్టుల్లో నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నీటి పారుదల ప్రణాళిక అమలు చేయాలని సూచించారు.

పంటలకు స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించేందుకు చర్యలు...

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను రైతన్నలు ఎంచుకోవాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. వేరుశనగలో నూతన విత్తన రకాలను అభివృద్ధి చేయాలని చెప్పుకొచ్చారు. ఇతర పంటలకు స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఆయిల్‌పామ్ గెలలను వేగంగా ఫ్యాక్టరీలకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నదాతలకు చెల్లింపులను త్వరితగతిన జరిగేలా చూస్తామని మాటిచ్చారు. నూనెగింజల విత్తనాల కోసం రూ.49.35 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి ఇప్పటికే రూ.34.55 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 52,425 ఎకరాలకు 29,375 క్వింటాళ్ల విత్తనాలను ధ్రువీకరించినట్లు తెలిపారు.

కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ..

రూ.36.76 కోట్ల సబ్సిడీతో నూనెగింజల విత్తనాలను పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. వేరుశనగ, కుసుమ, పొద్దుతిరుగుడు, నువ్వుల విత్తనాలను పంపిణీ చేస్తామని వివరించారు. పప్పుధాన్యాల కోసం రూ.34.60 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. 21 జిల్లాల్లో 29,008 క్వింటాళ్ల పప్పుధాన్యాల విత్తనాలను పంపిణీ చేస్తామని అన్నారు. శనగ, మినుము, పెసర విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తామని చెప్పారు. విత్తనాలకు 50 నుంచి 75 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌తో ప్రయాణం మరింత సులభం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,

ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌తో నగర ప్రయాణం మరింత సులభంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బేగంపేట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఆయన బృందంతో కలిసి కామన్ పాస్ ద్వారా ప్రయాణించి.. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. మెట్రోలో ప్రయాణించిన అనంతరం ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకునేలా ఒకే పాస్ విధానం అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణికులకు సమయం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. మెట్రో దిగిన తర్వాత బస్సు కోసం ప్రయాణికులు ఇక అయోమయానికి గురికావాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు.ఇంటి నుంచి గమ్యస్థానం వరకు ప్రజలకు సులభమైన.. సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క తెలిపారు. మెట్రో ప్రయాణికులకు చివరి గమ్యస్థానం వరకూ చేరుకునేలా ఆర్టీసీ బస్సులను తొలి కనెక్టివిటీగా మరింత విస్తరిస్తామని చెప్పారు. భవిష్యత్‌లో మెట్రో, ఆర్టీసీతో పాటు ఆటోలు, ఊబర్ వంటి సేవలను కూడా అనుసంధానించే దిశగా ఆలోచిస్తున్నామని, ‘లాస్ట్ మైల్ కనెక్టివిటీ’ని బలోపేతం చేస్తామని వెల్లడించారు. ప్రజా రవాణా వ్యవస్థను సమగ్రంగా అనుసంధానం చేసేందుకు తీసుకొచ్చిన కామన్ పాస్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భట్టి కృతజ్ఞతలు తెలిపారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో భేటీ అయిన టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్

రానున్న మూడు గవర్నర్ కోట ఎమ్మెల్సీలను బీసీ లకే ఇవ్వాలని విజ్ఞప్తి



కనీసం రెండు స్థానాలైనా బీసీలకు ఇవ్వాలని కోరిన నేతలు

మంత్రివర్గంలో అవకాశం ఇవ్వని బీసీ సామాజిక వర్గాలకు గవర్నర్ కోట ఎమ్మెల్సీ ఇవ్వాలని విజ్ఞప్తి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీలకు అసలు ప్రాతినిధ్యమే లేనందున గవర్నర్ కోట ఎమ్మెల్సీ ఇవ్వాలని విజ్ఞప్తి

రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అన్ని నామినేటెడ్, పార్టీ పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి

బీసీలకు పార్టీ, నామినేటెడ్ పోస్టులలో 42 శాతం కేటాయించాలని కోరడం జరిగింది

ఈ భేటీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీసీ ఆశావాహులు డాక్టర్ లోకేష్ యాదవ్, చరణ్ కౌశిక్, గౌరీ సతీష్, చనగాని దయాకర్ బోధన పల్లి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహితీ తేజోమూర్తి డా. బోయ జంగయ్య 84వ జయంతి ఘనంగా నిర్వహణ

రవీంద్రభారతిలో డా. బోయ జంగయ్య నవల సాహిత్య సంపుటి ఆవిష్కరణ

హైదరాబాద్, అక్టోబర్ 3:

తెలంగాణ సాహితీ తేజోమూర్తి, ప్రముఖ రచయిత డా. బోయ జంగయ్య 84వ జయంతి సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలో ప్రత్యేక సాహిత్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా. బోయ జంగయ్య నవల సాహిత్య సంపుటిని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఏ. వాణి ప్రసాద్, ఐఏఎస్ ఆవిష్కరించారు. బోయ జంగయ్య సాహిత్యం తెలంగాణ సామాజిక జీవనాన్ని, అణగారిన వర్గాల జీవిత అనుభవాలను, మానవ సంబంధాలను తనదైన శైలిలో ప్రతిబింబించిందని వక్తలు పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాహితీవేత్తలు డా. బోయ జంగయ్య రచనా ప్రస్థానాన్ని, నవలలు--కథలు--కవిత్వంలో ఆయన చేసిన విశిష్ట కృషిని వివిధ కోణాల్లో విశ్లేషించారు. ఆచార్య కాసిం, కోయి కోటేశ్వరరావు, గడ్డం మల్లేశం, కాసుల ప్రతాపరెడ్డి, దున్న యాదగిరి, గోగు శ్యామల, బి.ఎస్. రాములు తదితరులు బోయ జంగయ్య సాహిత్య ప్రాసంగికతను, సమాజంపై ఆయన రచనల ప్రభావాన్ని వివరించారు.బోయ జంగయ్య కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొని ఆయనతో తమకున్న అనుబంధాన్ని, సాహిత్య ప్రస్థానంలోని అనుభవాలను పంచుకున్నారు.బోయ జంగయ్య రచనలు కేవలం సాహిత్య సృజన మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల జీవన వాస్తవాలకు అద్దం పట్టే సామాజిక దస్తావేజులుగా



నిలిచాయని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆయన రచనల్లోని సామాజిక స్పృహ, మానవీయ విలువలు, అణగారిన వర్గాల పట్ల నిబద్ధత నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సాహిత్య చర్చలు, ప్రసంగాలతో కార్యక్రమం ఆసాంతం అత్యంత ఆసక్తికరంగా సాగింది. డా. బోయ జంగయ్య సాహిత్యాన్ని భవిష్యత్ తరాలకు మరింత విస్తృతంగా పరిచయం చేయాల్సిన అవసరం ఉందని వక్తలు ఆకాంక్షించారు.తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్. బాలాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, రచయితలు, కవులు, సాహిత్యాభిమానులు మరియు బోయ జంగయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గురుకులాల్లో విద్యా ప్రమాణాలతో పాటు మౌలిక వసతుల బలోపేతం

యూనిఫార్ములు, షూస్, పుస్తకాలు సకాలంలో అందాలి

శానిటేషన్, భద్రత, తాగునీరు, వంటశాలలపై ప్రత్యేక దృష్టి

క్వాలిటీ , క్వాంటిటీ కి ప్రాధాన్యత ఇవ్వాలి

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణ

హైదరాబాద్, అక్టోబరు 3:

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ గురుకులాలు, సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫార్ములు, షూస్, పుస్తకాలు తదితర వస్తువులు ఆలస్యం లేకుండా అందించాలని అధికారులను ఆదేశించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం గురుకులాలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో ూమీఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్య సాచి ఘోష్, ూజణణ కార్యదర్శి శ్రీమతి విజయేంద్ర బోయి ఉన్నతాధికారులతో ఈ సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాలకు చేరిన యూనిఫార్ములు, షూస్, పుస్తకాలు తదితర సామగ్రిని విద్యార్థులకు వెంటనే అందించాలని మంత్రి సూచించారు. సరఫరా ఎక్కడ నిలిచిపోయింది.. ప్రొక్యూర్‌మెంట్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అనే అంశాలను గుర్తించి జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అంశానికి నిర్దిష్ట గడువు నిర్ణయించి, పురోగతిపై నివేదికలు తీసుకోవాలని సూచించారు.వందలాది మంది విద్యార్థులు ఉండే పెద్ద క్యాంపస్‌లలో ప్రస్తుత పారిశుద్ధ్య సిబ్బంది సరిపోతున్నారా అనే అంశాన్ని పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట్ల పారిశుద్ధ్య, స్కావెంజింగ్ సేవలను సమర్థంగా నిర్వహించేందుకు తగిన విధానం రూపొందించాలన్నారు. స్థానిక అవసరాలను బట్టి కాంటింజెన్సీ సిబ్బందిని వినియోగించడంతో పాటు, అవసరమైతే పారదర్శక ఆన్‌లైన్ టెండర్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతము సిబ్బందికి అందిస్తున్న వేతనాలు చాలా తక్కువ ఉన్నాయి అని వాటిని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులు ఆదేశించారు.గురుకులాలను పూర్తి స్థాయిలో మరింత తీర్చిదిద్దేందుకు విద్యార్థుల సంఖ్య, స్థానిక అవసరాలకు అనుగుణంగా సమగ్ర మౌలిక వసతుల ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. తరగతి గదులు, వంటశాలలు, తాగునీరు, ఆర్ఓ ప్లాంట్లు, వాషింగ్ సదుపాయాలు, శానిటేషన్, అవసరమైన పరికరాలను ఒకే ప్రణాళికలో చేర్చాలన్నారు. ఇప్పటికే అమలులో ఉన్న మంచి ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ నమూనాలను పరిశీలించి, అనువైన వాటిని ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట్ల భద్రతా సిబ్బంది, పోలీసు సమన్వయం, సీసీ కెమెరాల ఏర్పాటుపై సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ముఖ్యంగా బాలికల గురుకుల విద్యాలయాల సంస్థల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని స్థానిక పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేయాలని మంత్రి ఆదేశించారు.గురుకులాల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక







దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. బోధనా విధానంలో ఏకరూపత తీసుకురావడంతో పాటు గతంలో ఎదురైన బోధనా సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో సబ్జెక్టు నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఆన్‌లైన్ తరగతులు, రిమోట్ అకడమిక్ సపోర్ట్, ఫౌండేషన్ కోర్సులను విస్తరించాలని సూచించారు.హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న సబ్జెక్టు నిపుణుల సేవలను జిల్లాల విద్యార్థులకు కూడా ఉపయోగపడేలా వర్చువల్ తరగతులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పుస్తకాలు, స్టడీ మెటీరియల్, డిజిటల్ లెర్నింగ్ వనరులు, అదనపు కోచింగ్ అందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు మార్గదర్శనం కల్పించాలని సూచించారు.సాంక్షన్ అయిన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. నియామకాల సమయంలో పోస్టుల మంజూరు, రోస్టర్, సీనియారిటీ, నియామక విధానం, ఆర్థిక శాఖ అనుమతులను పరిగణనలోకి తీసుకున్నారా అనే అంశాలను ధ్రువీకరించాలని సూచించారు. సంబంధిత వివరాలను గవర్నింగ్ బాడీ ముందుంచి అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.గురుకులాలు, విద్యా సంస్థలకు సంబంధించిన భవనాల అద్దెలపై జీఎస్టీ వర్తింపు అంశాన్ని కూడా సమావేశంలో సమీక్షించారు. అద్దె రేటు జీఎస్టీతో అదనంగా కలపడం అనే విషయాన్ని ఒప్పందాల్లో స్పష్టంగా పేర్కొనాలని నిర్ణయించారు. విద్యా సంస్థలు, వసతి గృహాలకు వర్తించే జీఎస్టీ నిబంధనలు, మినహాయింపులపై పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రత, వసతి, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు తదితర అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ.. ప్రతి సమస్యకు బాధ్యులైన అధికారులను, గడువును నిర్దేశించి ఫలితాలు సాధించాలని మంత్రి స్పష్టం చేశారు.


ముఖ్యంగా విద్యార్థులకు అందాల్సిన వస్తువుల సంబంధించి ఒక నిర్దిష్టమైన గడువు లోగా అందరికీ అందేలా చూసేందుకు ఒక అధికారికి బాధ్యత పెట్టి నిర్దేశిత సమయంలో అందేలా చూడాలని మంత్రి అధికారులు ఆదేశించారు.ఈ సమీక్షలో ఎస్సీ గురుకులాల కార్యదర్శి రవి గుగులోతు, ఎస్టీ గురుకులాల కార్యదర్శి శ్రీమతి సీతాలక్ష్మి, ఆశ్రమ పాఠశాలల డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా సేతు అభియాన్ -- పీఎం సూర్య ఘర్ పథకంపై రెండవ రోజు అవగాహన కార్యక్రమం

శనివారం టీజీఎస్పీడీసీల్ , టీజీరెడకో మరియు బ్యాంకుల సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎం ఏ న్ ఆర్ ఈ మార్గదర్శకాల మేరకు "సేవా సేతు అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమం 02.10.2026 నుండి 04.10.2026 వరకు సంగారెడ్డి, పటాన్‌చెరువు ప్రాంతంలో నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సౌర విద్యుత్ వినియోగం, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు మరియు పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు మరియు పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, అలాగే పర్యావరణహితమైన పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరువు డి ఈ శ్రీ భాస్కర్ గారు, ఏ డి ఈ శ్రీ సంజీవ్ గారు, శ్రీ నాగరాజు గారు, శ్రీమతి కళ్యాణి గారు, శ్రీ దుర్గాప్రసాద్ గారు, ఎజూజ ూాణజు శ్రీమతి ఉమారాణి గారు, డి ఈఎం ఆర్ టి శ్రీ రవీంద్ర రెడ్డి గారు, ఏ డి ఈ ఎం డపి శ్రీమతి మాలతి గారు, అలాగే అల్ ఏ ఈ లు,సబ్-ఇంజినీర్లు, ఓ డఎం సిబ్బంది, సోలార్ వెండర్లు మరియు వినియోగదారులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో తమ సహకారాన్ని అందించారు.

రాంపూర్ లో ఘనంగా ఉచిత వైద్య శిబిరం - శ్రీ చక్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో సేవలు

సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన రాంపూర్ గ్రామ వాస్తవ్యులు, శ్రీ చక్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఛైర్మన్ శ్రీ నారోజు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.ఈ శిబిరాన్ని హాస్పిటల్ ఛైర్మన్ నారోజు శ్రీనివాస్ చారి, గ్రామ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ శిబిరంలో డాక్టర్ నారోజు అక్షయ్ కుమార్ (యం స్ ఆర్థోపెడిక్), డాక్టర్ నారోజు ప్రియాంక (గైనకాలజీ), డాక్టర్ శ్రావణ్ కుమార్, సృజన్ కుమార్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ శివ సంతోష్ బాబు, సంధ్యారాణి (దంత వైద్యులు) పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో జ్వరం, జలుబు, దగ్గు, కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, ఒంటి నొప్పులు, వాంతులు, విరోచనాలు, స్త్రీ సంబంధిత సమస్యలు, పంటి సమస్యలు మరియు ఇతర జనరల్ సమస్యలకు ఉచితంగా చికిత్స అందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాంపల్లి వెంకటేష్, ఎనగందుల భాగ్యలత, ఎనగందుల నర్సవ్వ, మోటం లక్ష్మి, గ్రామ నాయకులు నారాయణమూర్తి, మురళి, శ్రీనివాస్ గౌడ్, బొల్లు తిరుపతి యాదవ్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





RNI.No. TELTEL/2010/32434
ఆవేదన పత్రిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ఒక దేశం.. రెండు ఆత్మలు..!



భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఇద్దరు మహానేతలు శిఖరాగ్రంలో ఉంటారు. ఆ ఇరువురు నేతలు దేశచరిత్ర ఉన్నంతవరకు బతికే ఉంటారు. వారిద్దరూ అక్టోబర్ 2 తేదీన జన్మించడమనేది ఒక చారిత్రక విశేషం! 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన బిడ్డ, 35 ఏళ్ల తర్వాత 1904 అక్టోబర్ 2న ఉత్తరప్రదేశ్‌లోని మొఘల్ సరాయ్‌లో జన్మించిన మరో బిడ్డకు మార్గదర్శి అయ్యాడు. మొదటి బిడ్డ మహాత్మా గాంధీ కాగా, రెండో బిడ్డ భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి. ఒకరు జాతికి స్వేచ్ఛను తెచ్చిపెడితే, మరొకరు ఆ స్వేచ్ఛను కాపాడి, దేశాన్ని ఆకలి నుండి, యుద్ధం నుండి గట్టెక్కించారు. ఈ ఇద్దరి జీవితాలను విడివిడిగా చూస్తే రెండు చరిత్రలు... కలిపి చూస్తే ఒకే తత్వం... ఆయన కూడా మనలాంటి మనిషే. చిన్నప్పుడు అబద్ధం చెప్పాడు. మాంసం తిన్నాడు. స్కూల్లో సగటు విద్యార్థి. ఆయన్ను మహాత్ముడిని చేసింది మూడు ఘటనలు. లండన్‌లో లా చదవడానికి వెళ్ళినప్పుడు, తెల్లవారి మధ్య తనను తాను నిరూపించుకోవడానికి శాఖాహారిగా ఉండటం నేర్చుకున్నాడు. అక్కడే భగవద్గీతను మొదటిసారి ఇంగ్లీష్‌లో చదివాడు. దక్షిణాఫ్రికాలో 1893లో పీటర్ మారిట్జ్ బర్గ్ స్టేషన్‌లో ఫస్ట్ క్లాస్ బోగీ నుండి గెంటివేయబడ్డాడు. విదేశీయుల తిష్ఠ ఆ చలిలో ప్లాట్ ఫారం మీద రాత్రంతా వణుకుతూ కూర్చున్నప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయం 'ఇక ఎప్పుడూ అన్యాయాన్ని సహించకూడదు, కానీ హింసతో ఎదుర్కోకూడదు' అనుకున్నాడు. అక్కడే సత్యాగ్రహం అనే ఆయుధం పుట్టింది. 1915లో భారత్‌కు తిరిగి వచ్చాక, గోపాలకృష్ణ గోఖలే సలహా మేరకు ఏడాది పాటు దేశమంతా మూడో తరగతి బోగీలో ప్రయాణించాడు. ఆ ప్రయాణంలోనే ఆయనకు అర్థమైంది.. భారతదేశం అంటే ఢిల్లీ, బొంబాయి కాదని, అది పల్లెల్లో ఉందని. ప్రజలకు 'బ్రిటిష్ వారి స్కూళ్ళు, కోర్టులు, బట్టలు వద్దని చెప్పి, స్వదేశీకి పునాది వేశాడు. 1930లో దండియాత్ర 24 రోజులు, 388 కిలోమీటర్ల నడకతో సముద్రపు నీటిని మరిగించి ఉప్పు తయారు చేశాడు. ఉప్పు సత్యాగ్రహం అనేది ఉప్పు కోసం కాదు, అది 'నా దేశపు వనరుపై నాకే హక్కు ఉంది' అని చెప్పడం కోసం. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం 'కరేంగే యా మరేంగే' (చేస్తాం లేదా చస్తాం) అనే ఈ ఒక్క నినాదంతో దేశం మొత్తాన్ని నిద్ర లేపాడు. ఆయన కన్న కలల స్వరాజ్యాన్ని స్థాపించి చూపించాడు. ఇక భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి విషయాన్ని వస్తే.. శాస్త్రీజీ జీవితం గాంధీజీ జీవితానికి పూర్తి భిన్నం కాదు, కొనసాగింపు. చిన్నతనంలో తండ్రి చనిపోతే, తల్లి రామదులారీ దేవి కూలి పని చేసి పెంచింది. స్కూలుకు వెళ్ళడానికి చెప్పులు లేవు. గంగా నదిని ఈదుకుంటూ వెళ్ళేవాడు. ఒకసారి స్కూల్ ఫీజు కట్టడానికి డబ్బులు లేక, ఇంట్లోని పాత బట్టలు అమ్మాడు. 16 ఏళ్ల వయసులోనే గాంధీజీ పిలుపుతో చదువు ఆపేసి, స్వాతంత్ర్య ఉద్యమంలోకి వచ్చాడు. జైలుకు వెళ్ళాడు. జైల్లో ఉండగా, తన కూతురు తీవ్ర అనారోగ్యంతో ఉందని తెలిసి, పెరోల్ మీద బయటకు వచ్చాడు. కూతురు చనిపోయింది. అంత్యక్రియలు పూర్తి చేసి, పెరోల్ గడువు కంటే ఒక రోజు ముందే తిరిగి జైలుకు వెళ్ళిపోయాడు. మరిన్ని కనుగొనండి జిల్లా వార్తలు రాష్ట్ర వార్తలు వార్తలు చదవండి ూశ్రీంశీ =ష్ణు – రేపిస్ట్ జాతి, రేపిస్ట్ సంస్కృతి మనదా? అదీ ఆయన నిజాయితీ. స్వాతంత్ర్యం వచ్చాక నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే మంత్రి అయ్యాడు. 1956లో అరియలూర్ దగ్గర ఘోర రైలు ప్రమాదంలో 144 మంది చనిపోతే, 'నా శాఖలో జరిగిన తప్పుకు నేనే బాధ్యుడిని' అని రాజీనామా చేశాడు. భారత చరిత్రలో నైతిక బాధ్యతతో రాజీనామా చేసిన మొదటి మంత్రి ఆయనే. 1964లో నెహ్రూ తర్వాత శాస్త్రీజీ ప్రధాని అయినప్పుడు దేశం రెండు పెద్ద సంక్షోభాల్లో ఉంది. ఒకటి ఆహార సంక్షోభం, రెండు పాకిస్తాన్ యుద్ధం. అమెరికా అధ్యక్షుడు జాన్సన్ 'మమ్మల్ని పొగడకపోతే గోధుమలు ఇవ్వం' అని ఆ పథకాన్ని ఆపేశాడు. అప్పుడు శాస్త్రీజీ దేశ ప్రజలకు ఇలా చెప్పాడు.. 'అమెరికా గోధుమల కంటే, మన ఆత్మగౌరవం ముఖ్యం. వారంలో ఒక పూట తినడం మానేయండి' అని. ఆ పనిని ఆయన ఇంట్లోనే మొదట ప్రారంభించారు. ఆయన కుటుంబం సోమవారం రాత్రి పస్తులు ఉండేది. అంతేకాదు, తన ఇంటి లాన్‌లో గడ్డిని తీసేసి, గోధుమలు, వరి వేయించారు. ప్రధాని ఇల్లు ఒక పొలంగా మారింది. 1965 యుద్ధంలో పాకిస్తాన్ ట్యాంకులు లాహోర్ దాటి వచ్చేస్తున్నాయి. మన దగ్గర ఆయుధాలు లేవు. శాస్త్రీజీ ఢిల్లీలోని రాంలీలా మైదానంలో లక్షలాది మందిని ఉద్దేశించి 'జై జవాన్, జై కిసాన్' అని నినదించారు. జవాన్ అంటే సరిహద్దులో పోరాడే సైనికుడు, కిసాన్ అంటే పొలంలో పండించే రైతు – ఇద్దరూ దేశానికి రక్షకులే అని చెప్పారు. ఆ నినాదంతో సైనికుల్లో, రైతుల్లో నూతన ఉత్సాహం వచ్చి, యుద్ధంలో పాకిస్తాన్ ను చిత్తుగా ఓడించారు. గాంధీజీ చెప్పారు... 'నా జీవితమే నా సందేశం' శాస్త్రీజీ చేసి చూపించారు... 'నా నిజాయితీయే నా ఆస్తి' అని. అక్టోబర్ 2న మనం వారి విగ్రహాలకు పూలదండలు వేయడం గొప్ప కాదు. వారి జీవితాల్లో నుండి ఒక్క అంశాన్ని నేర్చుకుంటే చాలు గాంధీజీ అయితే సహనం, శాస్త్రీజీ అయితే నిజాయితీ. వాటిని మన జీవితంలో ఆచరిస్తే, అదే వారికి మనం అర్పించే నిజమైన నివాళి. ఈ అక్టోబర్ 2న మనం కూడా ఒక నిర్ణయం తీసుకుందాం 'నేను నిజాయితీగా ఉంటాను, నా దేశాన్ని ప్రేమిస్తాను' అని.

భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ :

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్టీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్టీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

చర్యలు ప్రారంభించిన టిసిఎస్

న్యూఢిల్లీ :

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది.

గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్ల దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.



RNI.No. TELTEL/2010/32434
ఆవేదన పత్రిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

అమరావతి :

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎన్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎన్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

నాయకత్వ శైలి - ప్రజా సేవ

జన హృదయ నేత: “సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న ప్రజలకు రథసారథిలా దిశానిర్దేశం చేస్తూ, నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించే నిజమైన ప్రజా నాయకుడు.”

అలుపెరుగని సేవకుడు మధన్న : “పదవులు మారినా, కాలాలు మారినా... మారదు మీ సేవా గుణం! నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న మీ ప్రయాణం మరువలేనిది.”లి

ఆశల దీపం: “ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే మీ నాయకత్వం మా నియోజకవర్గానికి గర్వకారణం.”లి



అభివృద్ధి – ప్రగతి పథంలి

మార్పుకు నిదర్శనం: మాటల్లో కాదు చేతల్లో చూపించి, నియోజకవర్గ రూపురేఖలను మార్చిన అపర భగీరథుడు, మా అభివృద్ధి ప్రదాత మధన్న .”

సంకల్ప బలం: “దృఢమైన సంకల్పం, స్పష్టమైన విజన్‌తో ప్రతి గ్రామాన్ని, ప్రతి పట్టణాన్ని ప్రగతి వైపు నడిపిస్తున్న ఆధునిక రథసారథి మధన్న .”



నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఓటర్లకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

పొనుగోడు గ్రామంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల కుటుంబాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండ

కనగల్ మండలం పొనుగోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండమీది శ్రీనివాసులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.శ్రీనివాసులు మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇందులో భాగంగా ఈరోజు ఆయన పిల్లల పేరుమీద రూ.1,80,000 ఆర్థిక సహాయం పంపించడం జరిగింది.అదేవిధంగా పొనుగోడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంక జానకిరాములు గారు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం జానకిరాములు గారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం అనుప్‌రెడ్డి గారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్‌రెడ్డి గారు, పార్టీ నాయకులు నూ మెంబర్ కుసుకుంట్ల రాజారెడ్డి గారు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ రాజీవ్ శివయ్య గారు, మాజీ సర్పంచులు లక్ష్మయ్య గారు, శివయ్య గారు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు.





అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

యుద్ధం మానవ జాతి ని నాశనం చేస్తుంది

అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవిఎల్ పిలుపు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి

అక్టోబర్:03 (అన్వేషనేత్రం):

యుద్ధం వలన మానవాళికి అంతులేని నష్టం జరుగుతుందని యుద్ధం వలన ప్రాణహానితోపాటు భవిష్యత్ తరాలు తీవ్రంగా దెబ్బతింటాయని అఖిలభారత సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి ప్రముఖ న్యాయవాది కె.వి.ఎల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మండపల్లి ప్రభాకర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా నాలుగో మహాసభలో పాల్గొని మాట్లాడుతూ వ్యక్తి ఆలోచన మూలంగానే శాంతి గాని యుద్ధం గాని వస్తాయని, చెడు ఆలోచన అనేది ప్రపంచాన్ని వేరు చేస్తుందని ఆయన అన్నారు. సామ్రాజ్యవాదం కాంక్షతో అమెరికా వంటి దేశాలు ప్రపంచంలోని చిన్నచిన్న దేశాలను ఆక్రమించాలని చూస్తున్నాయని, తమ వ్యాపార విస్తరణ కోసం యూరప్ దేశాలు కూడా అమెరికాకు వంత పాడుతున్నాయని





ఆయన అన్నారు. ఇరాన్ పై యుద్ధం వలన ఇరాన్ లో వేలాది మంది క్షతగాత్రులవడం, చిన్నారులు చనిపోవడం, అంగ వికలాంగులు కావటం జరిగిందని అన్నారు ఆహార పదార్థాల కొరత అవసరమైన నిత్యవసర మందులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, యుద్ధం మానవాళికి మంచిది కాదని ఆయన అన్నారు. సామ్రాజ్యవాదం నశించాలని, సామ్యవాదం వర్ధిల్లాలని, యుద్ధం వద్దు శాంతి ముద్దు, ఉగ్రవాదం మతోన్మాదం వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. మౌనంగా వుండే వారి వల్ల దేశానికి ఎటువంటి ప్రయోజనం లేదని మౌనంగా ఉండటం వల్ల అభివృద్ధి ఆగిపోతుందని, ఆలోచన లేని వ్యక్తులతో సమాజం బాగుపడదని అన్నారు. శాంతియుతంగా జీవిద్దాం ప్రగతివైపు పయనిద్దామని వారు అన్నారు . ప్రతి ఒక్కరు కూడా అమెరికా యొక్క యుద్ధకాంక్షకు వ్యతిరేకంగా గొంతు విప్పాలని, నిరుద్యోగం, నిరక్షరాస్యత, దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన అన్నారు. మహాసభకు ముందు జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాసభ అధ్యక్షులు తోగిటి మురళి, బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, పుట్టపాక అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో డాక్టర్ సమత వై వెంకటేశ్వర్లు, మండారి డేవిడ్ కుమార్, గుడిపూడి వెంకటేశ్వరరావు, తలమల్ల హస్సేన్, నాతి సవేంద్ర కుమార్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, అనంతుల మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుగులోతు రాజారాం, ఖమ్మంపాటి రాము, దంతాల రాంబాబు, ఎడెల్లి శ్రీకాంత్, గొడ్డలి నరసయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ, దూలం నగేష్, దికొండ శ్రీనివాస్, పొన్నం రమేష్, గాలి రామకృష్ణ, నాతి లీలావతి, భూపాల్ ,బత్తుల నరసయ్య సారెడ్డి వెంకటరెడ్డి, చిలక రాజు శ్రీను, దాయం ఝాన్సీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమానికి త్వరలో బోర్డు

?మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం..

?ఆటో ఛార్జీని కిలోమీటర్‌కు రూ.14కు పెంచాం

?2014 తర్వాత ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోలేదు..

? ఉద్యమాలు చేసినా నాటి పాలకులు స్పందించలేదు

?ప్రజల అజెండాతో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు,మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు

?ప్రజా భవన్ లో ఆటో డ్రైవర్ల సంఘాల నాయకులకు ఆత్మీయ విందు ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు

?ఆటో కార్మికులు, వారి కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు,మంత్రి పొన్నం ప్రభాకర్ గారు తెలిపారు. ఆటో డ్రైవర్లు, రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలన్నింటినీ మానవీయ కోణంలో పరిశీలించి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలనే అజెండాగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

? శనివారం రాత్రి ప్రజాభవన్‌లో హైదరాబాద్ నగర ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ నాయకులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు ఆత్మీయ విందు ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారితో కలిసి ఆటో సంఘాల నాయకులతో భోజనం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో భట్టి విక్రమార్క గారు మాట్లాడారు. ఆటో డ్రైవర్ల సమస్యలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు లోతుగా అధ్యయనం చేసి కేబినెట్ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఆటో ఛార్జీల పెంపుపై డ్రైవర్లు చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన ప్రభుత్వం.. కేబినెట్‌లో చర్చించి కిలోమీటర్‌కు రూ.11గా ఉన్న ఛార్జీని రూ.14కు పెంచుతూ జీఓ జారీ చేసిందన్నారు. 2014లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే ఆటో ఛార్జీని కిలోమీటర్‌కు రూ.11గా నిర్ణయించిందని గుర్తుచేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు అధికారంలో ఉన్న పాలకులు ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. డ్రైవర్లు అనేక ఉద్యమాలు చేసినప్పటికీ వారిని పిలిచి మాట్లాడటం, వారి సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించడం జరగలేదన్నారు.

?సంక్షేమ బోర్డుపై కేబినెట్‌లో చర్చ..

?రవాణా రంగంలో దాదాపు 20 లక్షల కార్మిక కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. వారి సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్న అంశంపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చించామని చెప్పారు. చట్టసభల్లో చర్చించి, అవసరమైన నిధులు కేటాయించే ప్రక్రియను పూర్తి చేసి త్వరలోనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్లు కోరుతున్న ఇతర అంశాలపైనా కొంత సమయం తీసుకుని న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో ప్రస్తుతం పెంచిన రూ.14 ఛార్జీ సరిపోతుందా అనే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందన్నారు.

?ప్రజల అజెండాతో ప్రజా ప్రభుత్వం..





?కేవలం జీఓలు జారీ చేసి ప్రచారం చేసుకోవడం తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని అన్నారు. ప్రజాభవన్‌కు ఆటో డ్రైవర్ల సంఘాల నాయకులను ఆహ్వానించి, వారితో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడమే ఈ సమావేశం ఉద్దేశమన్నారు. ప్రభుత్వం తమది, ప్రజలదే అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని సూచించారు.

?డీజిల్ ఆటోలకు బదులు బ్యాటరీ ఆటోలు..

?హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. నగరంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ వంటి నగరాల్లో కాలుష్యం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. డీజిల్ ఆటోలను బ్యాటరీ ఆటోలుగా మార్చేందుకు ‘రాజీవ్ యువ వికాసం’ కార్యక్రమం కింద రూ.200 కోట్లను కేటాయించామని తెలిపారు. ఒక్కో ఆటోకు ప్రభుత్వం తరఫున రూ.1.50 లక్షల సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో సోలార్, బ్యాటరీ, సీఎన్‌జీ ఆటోలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో మానవతా దృక్పథంతో ముందుకు సాగుతున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని, భట్టి విక్రమార్క గారు అభినందించారు....

ఎంత అహంకారం వీడికి. ..?

దళిత మాదిగ మహిళపై ఇంత దారుణంగా దాడి చేస్తారా..?

నల్లగొండ జిల్లా, చింతపల్లి మండలం, పి.కె.మల్లేపల్లి గ్రామములోని దళిత మహిళా వీఓఏ గనిపల్లి మాదవిపై మాజీ సర్పంచ్ కొప్పోలు పార్వతమ్మ భర్త కొప్పోలు అమరనాథ్ గౌడ్ కుల అహకారంతో అసభ్య పదజాలంతో దూచించి గ్రామ సభలో దాడి....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ టీపీసీసీ వైస్ చైర్మన్ టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్, ఇంచార్జి మల్కాజిగిరి పార్లమెంట్, జిల్లా చైర్మన్ కావలి చంద్రయ్య , పిసిసి రాష్ట్ర కార్యదర్శులు శంకరయ్య, నరసింహులు, మురళి, ఓబిసి చైర్మన్ జవహర్ నగర పసుపులేటి వీరభాస్కరరావు, కన్వీనర్ మొగిలిపాక వెంకటేష్, కుత్బుల్లాపూర్ విజయ్ నియోజకవర్గ ఇంచార్జి, అబ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు, అమృతయ్య, సామెల్ రాజు, మిగత మిత్రులు పాల్గొన్నారు
జై కాంగ్రెస్ జై భారత్ జై సంవిధాన్ ధన్యవాదాలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

చిట్యాల మండలం శ్రీ కనకదుర్గ దేవాలయంలో జరగనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన





పత్రికను గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే గారిని వారి సతీమణి వేముల పుష్పక్కను కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించి , నవరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ గారు మరియు , అర్చకులు, పాల్గొన్నారు.

పెద్దవూర మండల వార్డ్ మెంబర్ల ఫోరం కమిటీ ఎన్నిక

తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్ల ఫోరం ఆధ్వర్యంలో పెద్దవూర మండల వార్డ్ మెంబర్ల సమావేశం రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జున్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశంలో వార్డ్ మెంబర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వార్డ్ మెంబర్ల హక్కులు, ఆత్మగౌరవం, అలాగే వార్డ్ మెంబర్ల ఐక్యతపై విస్తృతంగా చర్చించారు. వార్డ్ మెంబర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గగగాని రమేష్, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ రవికుమార్ పాల్గొన్నారు.
అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు నాగవెల్లి జ్యోతి గారి ఆదేశాల మేరకు పెద్దవూర మండల వార్డ్ మెంబర్ల ఫోరం మండల కమిటీని ప్రకటించడం జరిగింది.
పెద్దవూర మండల కమిటీ
సలహాదారుడు: కర్నాటి కృష్ణారెడ్డి
– మండల అధ్యక్షుడు: బొడ్డు వెంకట్
– వర్కింగ్ ప్రెసిడెంట్: బుడిగపాక సత్యనారాయణ
– ప్రధాన కార్యదర్శులు: చందా శివకృష్ణారెడ్డి, దొరపల్లి నరేష్
– ఉపాధ్యక్షులు: చోడోజు రాజయ్య చారి, రమావత్ నగేష్, కట్టబోయిన శంకర్, ఆడెపు సైదులు, నడ్డి సాంబయ్య
– సహాయ కార్యదర్శులు: రామ శ్రీనివాస్, నడ్డి నగేష్, జక్కుల శివ, వీరబోయిన నాగయ్య
– అధికార ప్రతినిధి: పున్ రెడ్డి రవీందర్ రెడ్డి
మహిళా విభాగం
– మహిళా అధ్యక్షురాలు: వీరబోయిన శ్యామిని
– మహిళా ప్రధాన కార్యదర్శులు: ఊర రమణ, బొడ్డుపల్లి సంధ్యారాణి
యూత్ విభాగం
– యూత్ అధ్యక్షుడు: రమావత్ నందు
– యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్: బొడ్డుపల్లి విష్ణు
– యూత్ ప్రధాన కార్యదర్శులు: మెండే శంకరయ్య, పిట్టల కోటేష్ఈ సందర్భంగా నూతనంగాఎన్నికైన పెద్దవూర మండల కమిటీ సభ్యులకు రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రతి వార్డ్ మెంబర్‌ను కలుపుకొని, వార్డ్ మెంబర్ల సమస్యలపై పోరాడాలని అన్నారు



వట్టిమర్తి గ్రామ గౌడ సంఘం భవనానికి రూ. 5 లక్షలు మంజూరు -

నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల / వట్టిమర్తి

అనుమతి పత్రం అందిన ఎమ్మెల్యే వేముల వీరేశంగారుతన సొంత నిధుల నుండి వట్టిమర్తి గ్రామ గౌడ సంఘం భవన నిర్మాణానికి మంజూరు చేసిన లిరూ. 5 లక్షల రూపాయల అనుమతి పత్రాన్ని గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు ఈరోజు ఆ గ్రామ గౌడ సంఘం ం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గౌడ సంఘం



అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామంలో గౌడ సోదరులకు ఒక శాశ్వత భవనం ఉండాలనే ఉద్దేశంతో ఈ నిధులు మంజూరు చేశానని అన్నారు.
త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గారికి గౌడ సంఘం పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్దీపన పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాల్లో బాగంగా ఈరోజు - నార్కట్ పల్లి, ఎల్లారెడ్డిగూడెంలో కళ్లజోళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

ఎమ్మెల్యే గారి మానస పుత్రిక ఉద్దీపన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు, కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా ఈరోజు నార్కట్ పల్లి పట్టణం మరియు ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో నిర్వహించిన కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమాలకు గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్వయంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఉద్దీపన సంస్థ ద్వారా తన సొంత







నిధులతో పేద ప్రజలకు కంటి వెలుగును అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గతంలో నిర్వహించిన శిబిరాల్లో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి నేడు కళ్లజోళ్లు అందించామని, సర్జరీ అవసరం ఉన్న వారిని గుర్తించి హైదరాబాద్ పంపించి ఉచితంగా సర్జరీ చేయించే ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రజల పక్షాన పనిచేసే జర్నలిజం అవసరం

నల్గొండలో కృత్రిమ మేధ, సామాజిక మాధ్యమాలపై పాత్రికేయులకు శిక్షణ

రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 3 (అన్వేషనేత్రం)

ప్రజల పక్షాన పనిచేసే జర్నలిజం వ్యవస్థ అవసరమని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయులు వృత్తి గౌరవాన్ని కాపాడేలా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కృత్రిమ మేధ, సామాజిక మాధ్యమాలపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని మెరుగైన జర్నలిజాన్ని ప్రజలకు అందించడంతోపాటు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి కృత్రిమ మేధ, సామాజిక మాధ్యమాలు పాత్రికేయులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వీటి ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నల్గొండ డివిజన్ పరిధిలోని పాత్రికేయులకు ఈ





శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అక్టోబరు 12న నాగార్జునసాగర్‌లో పరిసర ప్రాంతాల పాత్రికేయులకు కృత్రిమ మేధ, సామాజిక మాధ్యమాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జర్నలిజంపై కృత్రిమ మేధ, సామాజిక మాధ్యమాల ప్రభావం గణనీయంగా ఉందని, వాటిని బాధ్యతాయుతంగా, సక్రమంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పత్రికా స్వేచ్ఛ, ముద్రణ మాధ్యమం, ఎలక్ట్రానిక్ మాధ్యమం, సామాజిక మాధ్యమం, డిజిటల్ మాధ్యమం, వాటి విస్తృత అర్థాలు, వర్కింగ్ జర్నలిస్టు, వృత్తిపరమైన పాత్రికేయులు తెలుసుకోవాల్సిన ప్రధాన చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రతి పౌరుడు పాత్రికేయుడిలా వ్యవహరించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి సమయంలో వార్తల్లో ఏది నిజం, ఏది అబద్ధమో ప్రజలకు స్పష్టంగా తెలిసేలా పాత్రికేయులు వార్తలను అందించాలని సూచించారు. కృత్రిమ మేధ, సామాజిక మాధ్యమాల వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా పాత్రికేయులకు ఇది ఎంతో అవసరమన్నారు. స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ కృత్రిమ మేధ ప్రభావంతో మంచి ఫలితాలతోపాటు ప్రతికూల పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. కృత్రిమ మేధను సద్వినియోగం చేసేలా పాత్రికేయులు కృషి చేయాలని, నిరాధార వార్తలకు దూరంగా ఉండాలని సూచించారు. కృత్రిమ మేధపై టైమ్స్ ఆఫ్ ఇండియా సంపాదకుడు (దర్యాప్తు విభాగం) ఉడుముల సుధాకర్ రెడ్డి, సామాజిక మాధ్యమాలపై నరసింహస్వామి పాత్రికేయులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకుడు యు. వెంకటేశ్వర్లు, పాత్రికేయుల సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ప్రత్యేక విధుల అధికారి రహమాన్, ప్రజా సంబంధాల అధికారి శైలేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరపత్ర ఆవిష్కరణ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ శ్రీ మేడి పాపన్న మాదిగ గారి



ఆదేశాల మేరకు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ అన్నగారి పిలుపు మేరకు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో వీశ్రాా బలోపేతం కోసంవీశ్రాా జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో తుర్కపల్లి వీశ్రాా మండల ఉపాధ్యక్షులు చిన్నూరి మహేష్ మాదిగ అధ్యక్షతన తుర్కపల్లి మండల కేంద్రంలో చౌరస్తా వద్ద కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది అంబేద్కర్ అభయస్తం పథకాన్ని అమలు పరచడానికి మరియు ఎస్సీల అసైన్డ్ లిభూములను పట్టా భూములుగా మార్చాలని అలాగే అర్హులైన మాదిగలకు లిఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పాలక ప్రభుత్వంపై ఒత్తిడికై అక్టోబర్ 5 వ తేదీన అడ్డగూడురు నుండి భువనగిరి వరకు జరుగు బైకు ర్యాలీని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో చిన్నూరి కైలాస్ చిన్నూరి స్వామి బూసి మహేష్ బొల్లారం హరిబాబు జేరిపోతుల మధు చెన్నూరి సంతోష్ బొల్లారం హరిబాబుతదితరులు పాల్గొన్నారు



గౌరవ దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి జీఎంర్ గారి రేపటి 4/10/2026 ఆదివారం షెడ్యూల్.
1. ఉదయం 10-00 గంటలకు కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహిస్తున్న శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.
కావున ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్. ఎస్. యు. ఐ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనగలరు.
చీశీవ : ఇట్టి కార్యక్రమంలో ప్రింట్ ఉ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనగలరని విజ్ఞప్తి.
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా.
దేవరకద్ర నియోజకవర్గం.

ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదిక, తెలంగాణ సభ్యత్వాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు స్వీకరించారు.నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర





కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ గారు, జిల్లా కార్యదర్శి గంగాధర్ భద్రయ్య గారు ఎమ్మెల్యే వేముల వీరేశం గారికి సభ్యత్వ రశీదును అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు చేస్తున్న కృషిని వారు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం గారు మాట్లాడుతూ.. మూఢనమ్మకాల నిర్మూలనతో పాటు ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. శాస్త్రీయ దృక్పథంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఖరీఫ్ వడ్ల కొనుగోలుపై ముందస్తు ప్రణాళికా సమీక్షా సమావేశం - అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

రానున్న ఖరీఫ్ వడ్ల కొనుగోలు సీజన్ నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు అధికారులను ఆదేశించారు
ఈ మేరకు ఈరోజు నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, పన్నాలగూడెం నందు



నియోజకవర్గ స్థాయి ఖరీఫ్ వడ్ల కొనుగోలు ముందస్తు ప్రణాళికా సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే గారు ఏర్పాటు చేశారు ఈ సమీక్షా సమావేశంలో నల్గొండ జిల్లా ణజూ గారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల వీ=ా లు, ్రూాజూ జజుూ లు, xఖూ ణ్యూవీ మరియు ూవీ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ "నకిరేకల్ నియోజకవర్గం అత్యధికంగా వరి పండే ప్రాంతం అని . రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని. ప్రతి గ్రామంలో తేమ శాతం యంత్రాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు ముందే సిద్ధంగా ఉంచాలి. రైతులకు డబ్బులు ఆలస్యం కాకుండా 48 గంటల్లో వారి ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలి" అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ, కరెంట్ వసతులు కల్పించాలని, దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరగాలని ఆదేశించారు.



దామరచర్ల మండలం వీర్లపాలెం ్రూా యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ ను కొన్ని విషయాలపై సందర్శించి పరిశీలించిన మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నగారు అలాగే ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలం వెంకన్న యాదవ్ గారు, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి తనయుడు గోవిందరెడ్డి అన్న, మల్ రెడ్డి కోటిరెడ్డి, కొడేటి అనిల్, మహేష్ యాదవ్ పాల్గొనడం జరిగింది.డీ.ూా.=. బ్రదర్స్ పాల్గొన్నారు

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డికి ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు

ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడనున్న శ్రీ రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి గారు శనివారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం గారు సర్వోత్తం రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్





పార్టీ అభ్యర్థి విజయం కోసం నకిరేకల్ నియోజకవర్గంలోని పట్టభద్రులను కలిసి మద్దతు కోరుతామని తెలిపారు. నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ సాధించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తాయని పేర్కొన్నారు.పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, సర్వోత్తం రెడ్డి గారి గెలుపు కోసం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తారని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం సర్వోత్తం రెడ్డి గారు మాట్లాడుతూ తనకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ూxజజ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే వేముల వీరేశం గారికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారిని కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు.



ప్యాకేజీ--15 పనులను ముందస్తు ముగింపునకు ్రతీవ-జశ్రీశీంబతీవ) తీసుకెళ్లేందుకు కేబినెట్ ఆమోదం లభించేలా ప్రత్యేక చొరవ చూపిన గౌరవ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు. ఆలేరు నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పెండింగ్‌లో ఉన్న ప్యాకేజీ--15 కాలువ పనులను పూర్తి చేసేందుకు మంత్రి గారి సహకారంతో కీలక ముందడుగు పడింది. సవరించిన అంచనాలతో త్వరలోనే పనులను పూర్తి చేసి, ప్యాకేజీ--15 ద్వారా ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని శ్రీ బీర్ల ఐలయ్య గారు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య గారి స్మృతిని చిరస్థాయిగా నిలిపేలా పలు ముఖ్యమైన అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు వరంగల్‌లోని మామునూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కోరారు హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు తెలంగాణలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కురుమ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమానికి మరింత ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి గారిని కోరారు.తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య గారి త్యాగాలను భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిపేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా శ్రీ బీర్ల ఐలయ్య గారు ముఖ్యమంత్రి గారిని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారు.



ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న.... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు...

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి స్పష్టీకరణ

తప్పుడు ప్రచారాలు పూర్తిగా అవాస్తవం

నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన పేరును పార్టీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించిందని రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు.



పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ, పార్టీకి విధేయుడుగా క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీ ఆదేశాలను పాటిస్తానని కాంగ్రెస్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు.తన అభ్యర్థిత్వంపై వివిధ మాధ్యమాల్లో కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, పట్టభద్రులు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ, ప్రభుత్వం మరియు సంబంధిత వేదికల దృష్టికి తీసుకెళ్లడం నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.తన అభ్యర్థిత్వంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను పట్టభద్రులు, పార్టీ శ్రేణులు, ప్రజలు నమ్మవద్దని రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కోరారు.

నేరెళ్ల నుంచి ఎర్రవల్లి వరకు

దళితుల ప్రశ్నలకు రాసలీలల బాలకిషన్ సమాధానం చెప్పాలి




దళితుల ఆత్మగౌరవంపై జరిగిన ఘటనలపై మీ మౌనం ఎందుకు?
హె చ్ . ర్ . మోహన్
ఆఫీసియల్ స్పోకెస్పర్సన్ , ూజ డిపార్ట్మెంట్ , టీపీసీసీ
వాయిస్ అఫ్ ది వాయిసలెస్

మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని కలిసిన బీర్ల ఐలయ్య గారు.



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి, రహదారులు, భవనాలు మరియు ప్రజలకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై మంత్రివర్యులతో చర్చించారు.

RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక





కోహ్లీ కెప్టెన్సీకి నేను వీరాభిమానిని..

ఆ వార్తలను చూసి నవ్వుకుంటాం

మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీ ఏ మాత్రం మారలేదని, అతనితో బ్యాటింగ్ చేయడం చాలా సరదాగా ఉంటుందని చెప్పుకొచ్చాడు. తమ మధ్య విభేదాలు ఉన్నాయంటూ వచ్చే వార్తలను చూసి ఇద్దరం నవ్వుకుంటామని తెలిపాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ కెప్టెన్సీకి తాను వీరాభిమానిని అని చెప్పాడు. వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌ను విరాట్ కోహ్లీ సెంచరీతో మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. తొలి వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగిన కోహ్లీ.. భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు.

రీఎంట్రీ ఇవ్వనున్న సిరాజ్

టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధం

వెస్టిండీస్‌తో రెండో వన్డేకు భారత తుది జట్టు ప్రకటన

వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. గువహతి వేదికగా బుధవారం జరగనున్న రెండో వన్డేలో పర్యాటక విండీస్‌తో ఆతిథ్య భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్‌ల విధ్వంసకర శతకాలతో తొలి మ్యాచ్‌లో గెలిచిన భారత్.. మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డేలోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటోంది. తద్వారా ఆఖరి వన్డేలో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు తొలి వన్డేలో చేసిన తప్పిదాలను సరిచేసుకొని రెండో మ్యాచ్‌లో విజయం సాధించాలనే పట్టుదలతో వెస్టిండీస్ ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి వన్డేకు దూరంగా ఉన్న మహమ్మద్ సిరాజ్.. ఈ మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. సిరాజ్ కోసం ప్రసిధ్ కృష్ణకు విశ్రాంతి ఇవ్వవచ్చు. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్లుగా ఆడనుండగా.. విరాట్ కోహ్లీ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. తొలి వన్డేలో ఈ నలుగురికే బ్యాటింగ్ చేసే అవకాశం రాగా.. కోహ్లీ, గిల్ శతకాలతో చెలరేగారు. 32 పరుగులతో రోహిత్ పర్వాలేదనిపించినా.. అతను భారీ ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, నమన్ ధీర్, నితీష్ కుమార్ రెడ్డి తర్వాతి స్థానాల్లో బౌలింగ్ చేయనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనున్నాడు. తొలి వన్డేలో కుల్దీప్ యాదవ్ 4 వికెట్లతో సత్తా చాటాడు. గువాహటి భారత్‌కు కలిసొచ్చిన మైదానం. ఇక్కడ ఆడిన రెండు వన్డేల్లోనూ టీమిండియా గెలిచింది. కోహ్లీ ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ సెంచరీలు చేయగా, రోహిత్ శర్మ కూడా ఓ సెంచరీ, ఓ అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ వేదికపై జరిగిన నాలుగు వన్డే ఇన్నింగ్స్‌ల్లోనూ 300కు పైగా పరుగులు నమోదయ్యాయి. దీంతో మరోసారి బ్యాటర్లదే ఆధిపత్యంగా సాగే అవకాశం కనిపిస్తోంది. బౌలింగ్ విభాగంలో మార్పులు ఉంటాయా అన్నది ఆసక్తికరంగా మారింది. తొలి వన్డేలో మహ్మద్ సిరాజ్, ఆకిబ్ నబీ బెంచ్‌కే పరిమితమయ్యారు. ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వడంతో పాటు యశస్వి జైస్వాల్‌ను కూడా ఆడించే ఆలోచన ఉండొచ్చని తెలుస్తోంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం, జియోహాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. తొలి వన్డేలో కోహ్లీ 88 బంతుల్లో అజేయంగా 139 పరుగులు చేశాడు. గిల్ 108 బంతుల్లో 110 పరుగులతో మెరిశాడు. వెస్టిండీస్ తరఫున జాన్ క్యాంప్‌బెల్ 60 బంతుల్లో 62, జస్టిన్ గ్రీవ్స్ 108 బంతుల్లో 101 పరుగులు చేశారు. ఒక దశలో విండీస్ 19 ఓవర్లకు వికెట్ నష్టపోకుండా 135 పరుగులు చేసింది. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ (4/40) అద్భుత బౌలింగ్ తో కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు.






RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక





నవంబర్ 13న థియేటర్లలోకి 'గీతాంజలి'

అక్కినేని నాగార్జున కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోయిన క్లాసిక్ రొమాంటిక్ డ్రామా 'గీతాంజలి' రీ-రిలీజ్‌కు తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని 4కే డిజిటల్ వెర్షన్‌లో నవంబర్ 13న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అన్నపూర్ణ స్టూడియోస్ అధికారికంగా ప్రకటించింది. గతంలో ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 28న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే, పిక్చర్, సౌండ్ క్వాలిటీని మరింత మెరుగుపరిచేందుకు అదనపు పునరుద్ధరణ పనులు అవసరం కావడంతో విడుదల వాయిదా పడింది.



ఫెడరేషన్ పెద్దలతో సుమలత వాగ్వాదం

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో వివాదం రాజుకుంది. డాన్సర్స్ అసోసియేషన్‌లో నెలకొన్న విభేదాలు తారాస్థాయికి చేరాయి. గురువారం హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని ఫిల్మ్ ఛాంబర్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలుగు ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం జరుగుతుండగా, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ భార్య సుమలత లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ఆమెను లోనికి అనుమతించకపోవడంతో ఫెడరేషన్ పెద్దలతో ఆమె తీవ్ర వాగ్వాదానికి దిగారు. డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన తనను కీలక సమావేశానికి పిలవకపోగా, కనీసం లోపలికి కూడా రానివ్వకపోవడంపై సుమలత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ నాయకులు తమ సంఘం ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారంటూ ఫిల్మ్ ఛాంబర్ బయట ఆందోళన చేపట్టడంతో అక్కడ గందరగోళం ఏర్పడింది. ఇదిలా ఉండగా, ఇటీవల డాన్సర్స్ అసోసియేషన్‌లో తలెత్తిన వివాదాల నేపథ్యంలో సుమలత నేతృత్వంలోని కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు ఫెడరేషన్ ప్రకటించింది. అంతేకాకుండా, అక్టోబర్ 18న అసోసియేషన్‌కు కొత్తగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. అయితే, ఫెడరేషన్ తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయం చట్టవిరుద్ధమని, తమను కావాలనే అణచివేస్తున్నారని సుమలత వర్గం ఆరోపిస్తోంది. మరోవైపు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై గతంలో విధించిన 'సహాయ నిరాకరణ' నిర్ణయాన్ని కొనసాగిస్తున్నట్లు ఫెడరేషన్ తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో డాన్సర్స్ అసోసియేషన్ వివాదం మరింత ముదురుతోంది. ఫెడరేషన్ చర్యలపై న్యాయపరంగా పోరాడతామని సుమలత, జానీ మాస్టర్ మద్దతుదారులు హెచ్చరిస్తున్నారు.



'సిగ్మా' సినిమాపై నెగెటివ్ ప్రచారం

టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ నటిస్తోన్న లేటెస్ట్ సినిమా 'సిగ్మా'. తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ కుమారుడు జేసన్ విజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. తెలుగమ్మాయి ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. రాజు సుందరం, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న 'సిగ్మా' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా మరికొన్ని గంటల్లో సిగ్మా సినిమ్ రిలీజ్ ఉండనుండగా, హీరో సందీప్ కిషన్ సోషల్ మీడియా వేదికగా ఒక సంచలన పోస్ట్ పెట్టాడు. సామాజిక మాధ్యమాల వేదికగా తమన సినిమాపై నెగెటివ్ ప్రచార చేయడంపై సందీప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'గత కొన్ని రోజులుగా నేను, నా కొత్త మూవీ లక్ష్యంగా పలువురు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్‌లు పెట్టడం చూస్తున్నా. దీని వెనుక ఎవరున్నా, డబ్బులిచ్చి ఇలా ఎందుకు చేయిస్తున్నారో నాకు బాగా తెలుసు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434